www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 5 అక్టోబర్ 2023 5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

16 నుంచి ఇవిఎంల తనిఖీ : కలెక్టర్

ప్రజాశక్తి - అమలాపురం

ముమ్మిడివరం ఎయిమ్స్ కళాశాల మూడో అంతస్తులో ఈనెల 16 నుంచి నవంబర్ 10వరకూ ఇవిఎంల మొదటి విడత తనిఖీ జరుగుతుందని డిఆర్ఒ సిహెచ్.సత్తిబాబు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోని డిఆర్ఒ ఛాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ ప్రక్రియ పురోగతి అంశాలను వివరించారు. ఈనెల 27న ముసాయిదా ఓటరు జాబితా ముద్రించి రాజకీయ పార్టీలకు అందిస్తామన్నారు. అభ్యంతరాలు ఉంటే డిసెంబర్ 9లోగా సమర్పించాలన్నారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీలకున్న సందేహాలను ఆయన నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయపార్టీ ప్రతినిధులు వై.రవీంద్ర, అల్లాడి స్వామినాయుడు, రాజేష్, ఎస్‌వి.చంద్రశేఖర్, కారెం వెంకటేశ్వరరావు, కె.చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విధానాల వల్లే నిరుద్యోగం

- ప్రత్యామ్నాయ విధానాలతోనే సమస్యకు పరిష్కారం
- ఉపాధి కల్పనలో కేరళ దేశానికే ఆదర్శం
- రాష్ట్ర స్థాయి నిరుద్యోగ సదస్సులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

సదస్సులో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్లే నిరుద్యోగం పెరిగిపోయిందని సిపిఎం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో హోటల్ రివర్‌బేలో బుధవారం నిరుద్యోగ రాష్ట్ర సదస్సు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ సభికులను వేదికపైకి ఆహ్వానించారు. ఈ సదస్సుకు వి.శ్రీనివాసరావు ముఖ్యవక్తగా హాజరై మాట్లాడారు. పరిశ్రమల ఏర్పాటు, యువతలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టుల భర్తీలతో నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను పూర్తిగా బుట్టదాఖలు చేశాయన్నారు. పరిశ్రమల ఏర్పాటు సెజ్‌లు అంటూ రైతుల నుంచి సేకరించిన భూములను తాకట్టు పెట్టుకుని కార్పొరేట్ సంస్థల యజమానులు బ్యాంకుల ద్వారా లబ్ధి పొంది ప్రజల సొమ్మును లూటీ చేస్తున్నారని విమర్శించారు. అటువంటి అవినీతిపరులకు కేంద్ర ప్రభుత్వం ఆశ్రయమిస్తోందన్నారు. దేశంలోనే అత్యధిక నిరుద్యోగం రాష్ట్రంలో ఉందన్నారు. ఈ పరిస్థితులలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందంటూ ప్రచారం చేసుకోవడం సిగ్గు ఊచేటన్నారు. విద్యుత్ ట్రూ అప్ ఛార్జీల పెంపుతో చిరుపరిశ్రమలు మూతపడుతున్నాయని, ఫలితంగా ఉన్న కొద్ది పాటి ఉపాధికి యువత దూరమవుతుందన్నారు. ఆర్థిక సంక్షోభంతో భారీ పరిశ్రమలు సైతం ఇటీవల ఉద్యోగులను తొలగిస్తున్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో పట్టభద్రులు దిక్కుతోచని స్థితిలో మనస్థాపానికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఉపాధి కల్పనలో కేరళలోని వామపక్ష ప్రభుత్వం దేశానికే ఆదర్శమని వివరించారు. చదువుకు తగిన ఉద్యోగం లభిస్తుందన్నారు. ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ కేంద్రం ఇప్పటికైనా రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించాలన్నారు. యువతలో నైపుణ్యాభివృద్ధి కోసం గ్రంథాలయ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలన్నారు. నియోజక వర్గానికి ఒక స్కిల్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల సంపదను కార్పొరేట్లకు దోచి పెడుతున్న బిజెపి ప్రభుత్వానికి వైసిపి ప్రభుత్వం వంత పాడుతుందన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కరించకుండా రాజకీయ అస్త్రంగా మార్చుతున్న పాలక ప్రభుత్వాలపై తిరగబడాలని పిలుపునిచ్చారు. యువజన పోరాటాలకు పిడిఎఫ్ ఎంఎల్‌సిల సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు హరికిషోర్, డివైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వై.రాము, ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్, అధ్యక్షులు ప్రసన్న, శ్రామిక మహిళా సంఘం నాయకులు డి.రమాదేవి, ఎం.నాగమణి, ఐద్వా జిల్లా కార్యదర్శి పి.తులసి, సిపిఎం నగర కార్యదర్శి బి.పవన్, డాక్టర్ చైతన్యశేఖర్, సిపిఎం జిల్లాకమిటీ సభ్యులు బి.రాజులోవ, పి.తులసి, జువ్వల రాంబాబు, ఎం.సుందరబాబు, ఎన్.రాజా, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర నలుమూలల నుండి నిరుద్యోగులు పాల్గొన్నారు.

19 తీర్మానాలకు ఏకగ్రీవ ఆమోదం

సదస్సులో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న 19 తీర్మానాలను ప్రవేశ పెట్టారు. దీన్ని సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది.

- మెగా డిఎస్‌సిని ప్రకటించి 40 వేల ఉపాధ్యాయ పోస్టులు పిఇటిలతో కలిపి భర్తీ చేయాలి. గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక డిఎస్‌సిని నిర్వహించాలి.
- కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 9.64లక్షలు, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 2.35 లక్షల పోస్టులను భర్తీచేయాలి.
- ఆంధ్రప్రదేశ్ నూతన యూత్ పాలసీని ప్రకటించాలి.
- 5వేల పోస్టులతో గ్రూప్ 1, 2 ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలి.
- రాష్ట్రంలో ఐటి, సినీ పరిశ్రమలను అభివృద్ధి చేయాలి. పరిశ్రమల్లో స్థానికులకు 75 శాతం ఉద్యోగ కల్పన జిఒను అమలు చేయాలి.
- పే అండ్ ప్లే విధానాన్ని రద్దు చేసి క్రీడా రంగంలో శాశ్వత ప్రాతిపదికన కోచ్‌లను నియమించాలి. ప్రతి జిల్లాలో స్పోర్ట్స్ స్కూల్స్ ఏర్పాటు చేయాలి. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు భర్తీ చేయాలి
- పశుసంవర్ధక శాఖలో, గ్రంథాలయ శాఖలో పోస్టులు భర్తీ చేయాలి.
- గ్రంథాలయాల్లో డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటు చేసి తగిన సిబ్బందిని నియమించాలి.
- ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయాలి
- ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలి
- కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సహా అన్ని రకాల నియామకాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి
- ప్రయివేటీకరణ విధానాలు విడనాడాలి. ప్రభుత్వ రంగాన్ని పరిరక్షించాలి. విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలో కొనసాగించి అభివృద్ధి చేయాలి. కడప ఉక్కును ప్రారంభించాలి.
- పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న పోలీసు కానిస్టేబుల్, ఎస్ఐ, ఫైర్, జైలు వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలి
- ప్రతి మండల కేంద్రంలో స్కిల్ డెవలెప్‌మెంట్ సెంటర్స్ ఏర్పాటు చేయాలి టిటిడిలో ఖాళీగా ఉన్న 9,500 పోస్టులను భర్తీ చేయాలి
- పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ అభ్యర్థులకు స్టడీ సర్కిల్స్ వసతి, స్టయిఫండ్స్ ఏర్పాటు చేయాలి
- రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు వచ్చేవరకు పుస్తకాలు, పరీక్ష రుసుం వగైరా వంటి ఖర్చులకు నెలకు రూ.5వేలు నిరుద్యోగ భృతి చెల్లించాలి
- పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే ప్రతి ఒక్కరికీ ప్రభుత్వమే ఉచిత స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి ఉచిత స్టడీ మెటీరియల్ ఇవ్వాలి
- గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో యువతకు స్వయం ఉపాధి కల్పన కోసం బ్యాంకుతో సంబంధం లేకుండా అర్హత కలిగిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలి.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

11న కౌలు రైతుల రాష్ట్ర సదస్సు

జయప్రదానికి సిపిఎం జిల్లా కన్వీనర్ వెంకటేశ్వరరావు పిలుపు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

అమలాపురంలో అక్టోబర్ 11న కౌలు రైతుల రాష్ట్ర సదస్సు జరుగుతుందని, ఈ సదస్సుకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు హాజరవుతారని దీన్ని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం విలసవిల్లిలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర మాట్లాడారు. రాష్ట్రంలో ప్రస్తుతం వర్షాభావ పరిస్థితి కారణంగా సాగు ఆలస్యమైంది. చాలా ప్రాంతాల్లో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మెట్ట ప్రాంత మండలాల్లో చెరువులు నిండ లేదన్నారు. భూగర్భ జలాలు అడుగంటే పరిస్థితి ఏర్పడిందన్నారు. మరోవైపు అనేకేళ్లుగా నష్టాలతో రైతులు అప్పుల్లో కూరుకుపోయారన్నారు. కష్టపడి పంటలు పండించినా మద్దతు ధర రాక నష్టపోయారన్నారు. ధాన్యం కొనుగోలు నిబంధనల పేర మద్దతు ధర అందట్లేదన్నారు. బ్యాంకుల్లో తీసుకున్న అప్పులు చెల్లించడానికి బయట మళ్లీ ప్రయివేటు అప్పులు చేయాల్సి వస్తుందన్నారు. తొమ్మిదేళ్లలో కేంద్రంలో మోడీ ప్రభుత్వం అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ కంపెనీలకు రూ.12 లక్షల కోట్లు రుణమాఫీ చేసిందన్నారు. దేశానికి ఆహార ధాన్యాలు అందిస్తున్న అన్నదాతలకు మాత్రం ఒక్క పైసా కూడా రుణమాఫీ చేయలేదని విమర్శించారు. పైగా రుణమాఫీ వలన ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అయిపోతుందంటూ పాలకులు కల్లబొల్లి మాటలు చెబుతున్నారన్నారు. కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీ చేయడం వలన ఆర్థిక వ్యవస్థ నాశనం కాదా? కార్పొరేట్ కంపెనీలపై ఉన్న ప్రేమ అన్నదాతలపై లేదు. ప్రస్తుత వ్యవసాయ సంక్షోభం నేపథ్యంలో ప్రతి రైతుకు రూ.2 లక్షలు రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇవ్వకున్నా రాష్ట్ర ప్రభుత్వమే కౌలు రైతులకు రైతు భరోసా-పిఎం కిసాన్ పథకం అమలు చేస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గొప్పగా ప్రకటించారన్నారు. ఆచరణలో మాత్రం అనేక నిబంధనలు పెట్టి కౌలు రైతులకు మొండి చేయి చూపారని విమర్శించారు. ఒసి కౌలు రైతులకు రైతు భరోసా లేదన్నారు. భూ యజమాని కింద ఎంతమంది. కౌలు రైతులున్నా ఒక్కరికి మాత్రమే సాయం అందుతుందన్నారు ఈ నిబంధనలు సవరించి కౌలు రైతులందరికీ రైతు భరోసా అందించాలని డిమాండ్ చేశారు. జిఒ 660 రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతగా పంటల బీమాను అమలు చేయాల్నన్నారు. ఈ కార్యక్రమంలో బీర శ్రీనివాసరావు, బీర చినసత్యనారాయణ, బీర మురళి, సరెళ్ల వెంకటేశ్వరరావు, బీర వెంకట్రావు, బుడితి సాంబమూర్తి పాల్గొన్నారు.

దీక్షా శిబిరంలో తపాలా సిబ్బంది

సమస్యలపై తపాలా ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి- రామచంద్రపురం

సమస్యలను పరిష్కరించాలని, డిమాండ్లను నెరవేర్చాలని తపాల ఉద్యోగులు బుధవారం సమ్మెకు దిగారు. రామచంద్రపురం బ్రాంచ్‌లో 135 మంది సమ్మెలో పాల్గొన్నారు. స్థానిక ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. గ్రామీణ తపాల ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, 12, 24, 36 సర్వీస్ గల ఉద్యోగులకు అదనపు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, గ్రూప్ ఇన్సూరెన్స్, ఎక్స్ గ్రేషియో రూ.5.లక్షలకు పెంచాలని, వైద్య సౌకర్యం కల్పించాలని నినదించారు. ఈ సమ్మెలో తపాలా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వై.స్పర్జన్‌రాజు, కార్యదర్శి మునేశ్వరరావు, కోశాధికారి వై.కామేశ్వరి, సహాయ కార్యదర్శి సిహెచ్.ప్రవీణ్ కుమార్, జి.రామకష్ణ, బి.వీరయ్యచౌదరి, జి.రామకృష్ణచౌదరి, జి.గణేష్, బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. పలు కార్మిక సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

ఎపి పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ డైరెక్టర్‌గా చెల్లుబోయిన

ప్రజాశక్తి - అమలాపురం

ఎపి పబ్లిక్ అండ్ టేకింగ్స్ కమిటీ సభ్యునిగా అమలాపురానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ కమిటీ చైర్మన్‌గా గ్రంధి శ్రీనివాస్ వ్యవహారస్తున్నారు. ఈ సందర్భంగా పలువరు ఆయనకు అభినందనలు తెలిపారు.

మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమానికి కృషి

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమానికి, వారి హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామని కలెక్టర్ హిమాన్షుశుక్లా తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా సైనిక్ వెల్ఫేర్ బోర్డు సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై కమిటీ సభ్యులతో కలెక్టర్ సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ కమిటీ సూచన మేరకు మాజీ సైనిక ఉద్యోగుల ఇంటి పన్ను రద్దు చేసేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ల్లో షాపుల కేటాయింపులో మాజీ సైనికులకు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. అవుట్‌సోర్సింగ్ జాబ్ మేళాలో ప్రాధాన్యతను ఇచ్చేందుకు చర్యలు చేపడతామన్నారు. మాజీ సైనికుల సంక్షేమ కేంద్రాలు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు జిల్లా సైనిక్ వెల్ఫేర్ కార్యాలయానికి స్థలాన్ని కేటాయిస్తామని స్పష్టం చేశారు. జిల్లా గ్రామీణాభివృద్ధి, సంస్థ స్వయం సహాయక సంఘాల్లో సభ్యుల ఒక్కొక్కరి ద్వారా ఏడాదికి రూ.10 చొప్పున, జిల్లా నీటి యజమాన్య సంస్థలో పనిచేసే వేతన కూలీల ద్వారా ఏడాదికి రూ.10 చొప్పున ప్రత్యేక నిధిని కేటాయించడానికి చర్యలు చేపడతామన్నారు. జిల్లా కేంద్రంలో క్యాంటీన్ ఏర్పాటుకు ప్రయత్నిస్తామని తెలిపారు. మాజీ సైనికుల కుటుంబాల వారికి ఉద్యోగావకాశాల కల్పనలో ప్రాధాన్యత ఇస్తామన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షుశుక్లా

ఈ కార్యక్రమంలో సమావేశంలో జెసి ఎస్.నుపూర్‌అజయ్, జిల్లా సైనిక అధికారి కెప్టెన్ డాక్టర్ పి.సత్యప్రసాద్, వైస్ చైర్మన్ కల్నల్ రఘువర్మ, సభ్యులు, డిఆర్ఒ సత్తిబాబు, డిఆర్‌డిఎ పీడీ వి.శివశంకర్ ప్రసాద్, డ్వామా పీడీ ఎస్.మధుసూదన్, వికాస పీడీ కె.లచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

లైవ్ స్టాక్ మిషన్‌తో ఉపాధి : జెసి

ప్రజాశక్తి - అమలాపురం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన జాతీయ లైవ్ స్టాక్ మిషన్(జాతీయ పశు అభివృద్ధి పథకం) ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కుతుందని జెసి ఎస్.నుపూర్‌అజయ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని గోదావరి భవన్ హాల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జాతీయ లైవ్ స్టాక్ మిషన్ కార్యక్రమాలపై జిల్లా స్థాయి అవగాహన సదస్సు జెసి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జెసి మాట్లాడారు. ఔత్సాహిక రైతులను, నిరుద్యోగులను పశుపోషణ కోసం ప్రోత్సహిస్తూ ఆర్థిక పురోగతి సాధించేలా చర్యలు చేపట్టాలన్నారు. దీనికి బ్యాంకర్లు, పశుసంవర్ధక శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జాతీయ లైవ్ స్టాక్ మిషన్ కార్యక్రమాలపై రైతులు అవగాహన పెంచుకుని ఆర్థిక పురోగతి సాధించాలన్నదే ఈ మిషన్ లక్ష్యమన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకం ద్వారా ఐదేళ్ల కాల పరిమితితో ఔత్సాహిక రైతులను వ్యాపార సరళిలో ప్రోత్సహించేందుకు ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. గొర్రెలు, మేకలు, కోళ్లు, పందులు, కోళ్ల పెంపకానికి కేంద్రం ప్రభుత్వం 50 శాతం రాయితీ ఇస్తుందన్నారు. గొర్రె లు, మేకలు, పెంపకం యూనిట్ పథకంలో 100 గొర్రెలు, మేకలు, ఐదు పొట్టేళ్లు, మేక పోతుల యూనిట్‌కు రూ.10 లక్షల రాయితీ, 500 గొర్రెలు, 25 పొట్టేళ్లు, మేకపోతుల యూనిట్‌కు రూ.కోటి వరకు అంతకు మించి ప్రాజెక్ట్ విలువ ఉన్నచో గరిష్టంగా 50 లక్షలు సబ్సిడీ మంజూరు చేస్తామన్నారు. ఈ మేరకు ఆర్‌బికెల స్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వెంకటరావు జిల్లా వ్యవసాయ అధికారి ఎ.బోసుబాబు మాట్లాడుతూ ఈ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు, గ్రూపుల వారీగా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. పశు గణాభివృద్ధి శాస్త్రవేత్త దినకర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పథకం అమలు తీరును విధివిధానా లపై రైతులకు అవగాహన కల్పించి సందేహాలను నివృత్తి చేశారు శాస్త్రవేత్త వరప్రసాద్ జాతీయ పశుగణాభివృద్ధి పథకంపై రైతులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ శ్యాంబాబు ఉపసంచాలకులు మూర్తి , అంబేద్కర్ అభ్యుదయ రైతులు రైతు సంఘాల ప్రతి నిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

పెంటను తొలగించిన ప్రాంతం

పశువుల పెంట తొలగింపు

ప్రజాశక్తి - మండపేట

నిత్యం రద్దీగా ఉండే మండపేట బైపాస్ రోడ్డులోని ఏడిద రోడ్డు జంక్షన్ వద్ద పశువుల పెంటను పారిశుధ్య సిబ్బంది తొలగించారు. రోడ్డు చెంతనే పెంట వేయడంతో తీవ్ర దుర్వాసన వెదజల్లేదు. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యపై ప్రజాశక్తి దినపత్రికలో వార్త ప్రచురితమైంది. దీనికి అధికారులు స్పందించారు. పశువులు పెంటను తొలగించారు. దీంతో వాహనదారులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా కేబుల్ ఆపరేటర్ల ఆత్మీయ సమావేశం

ఆలమూరు : మండలంలోని పెదపల్లలో ఎస్‌పిబికె. సత్యనారాయణరావు కళ్యాణ మండపంలో రాజమండ్రి రూరల్, మండపేట, కొత్తపేట నియోజకవర్గాల కేబుల్ ఆపరేటర్ల ఆత్మీయ సమావేశం బుధవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మల్టీ సర్వీస్ కేబుల్ ఆపరేటర్ సంక్షేమ సంఘం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు కెవిఆర్ కష్ణారెడ్డి, రాష్ట్ర కేబుల్ ఆపరేటర్ల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు పసలపూడి సీతారామయ్యల పర్యవేక్షణలో పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల కేబుల్ యూనియన్ ఇంచార్జ్ మద్దిరెడ్డి మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణమూర్తికి ఫిలాంత్రోఫిక్ అవార్డు

అవార్డు అందుకుంటున్న సత్యనారాయణమూర్తి

అమలాపురం : ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందిన అమలాపురం మండలం సాకుర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్లం ఉపాధ్యాయులు ఉప్పే సత్యనారాయణమూర్తికి ఫిలాంత్రోఫిక్ అవార్డు దక్కింది. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ కన్వెన్షన్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో తెలుగు, సంస్కృత అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి చేతుల మీదుగా ఆయన అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమానికి శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ తెలుగు అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు, ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ అధ్యక్షులు కొమ్మినేని శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక యూనియన్ చైర్మన్ గౌతమ్ రెడ్డి, ప్రెస్ అకాడమీ కార్యదర్శి బాలగంగాధర తిలక్, మాజీ సర్పంచ్ ఎం.సత్యనారాయణ పాల్గొన్నారు.

రామకృష్ణ కుటుంబానికి ఎంఎల్‌సి పరామర్శ

రామచంద్రపురం : ఇటీవల మృతి చెందిన అన్నాయిపేట సర్పంచ్ పెమిరెడ్డి దొరబాబు సోదరుడు రామకృష్ణ కుటుంబాన్ని ఎంఎల్‌ఎ తోట త్రిమూర్తులు బుధవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఆయన వెంట పిల్లి సూర్యప్రకాష్ ,బిజెపి జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కర్రి చిట్టిబాబు, జనసేన నాయకులు చిక్కాల దొరబాబు, ఉన్నారు.

'గోదావరి' బ్యాంకుకు ప్రథమ బహుమతి

అమలాపురం : ఖాతాదారుల సేవల్లో అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం గోదావరి అర్బన్ మల్టీ స్టేట్ క్రెడిట్ కో-ఆపరేటివ్ బ్యాంకు ప్రథమ బహుమతి లభించిందని బ్రాంచ్ మేనేజర్ దొంగ రామచంద్రమూర్తి తెలిపారు. నాదెండ్‌లో జరిగిన పదో వార్షికోత్సవం సందర్భంగా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ ధనుంజయ తంబేకర్ చేతుల మీదుగా మేనేజర్ ఈ బహుమతిని అందుకున్నారు. బ్యాంకు వ్యవస్థాపకులు హేమంత్ పటేల్ మాట్లాడుతూ ఖాతాదారులకు మరిన్ని సేవలు అందించి బ్యాంకును అభివృద్ధి పదంలో నడపాలన్నారు. డు శాతం డివిడెండ్ ప్రకటించారన్నారని మేనేజర్ తెలిపారు.

అంగన్‌వాడీల సేవలు అమోఘం

ప్రజాశక్తి - ఆలమూరు, మండపేట

అంగన్‌వాడీల సేవలు అమోఘమని ఎంపిడి కె.జాన్‌లింకన్, ఎంఇఒ-2 సుబ్బరాజు అన్నారు. సచివాలయం వద్ద ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు పౌష్టికాహార ప్రదర్శనను నిర్వహించారు. ఈ ప్రదర్శనను వారు తిలకించారు. వారు మాట్లాడుతూ అంగన్‌వాడీల సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎన్.లావణ్య, ఎఒ రామ్‌స్వరూప్, ఇఒపిఆర్‌డి రాజ్‌కుమార్, ఎపిఎం ఎం.ధనరాజు, కార్యదర్శి కె.సంజీవరెడ్డి, సూపర్‌వైజర్లు నాగలక్ష్మి, వరలక్ష్మి పాల్గొన్నారు. మండపేట మండలంలోని ద్వారపూడి సచివాలయం వద్ద ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార ప్రదర్శన చేపట్టారు. అనంతరం సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఆరోగ్య రక్షణలో అంగన్వాడీల పాత్ర కీలకం అని సర్పంచ్ ఈతకోట కిన్నెర, ఎంపిడిఒ ఐదం రాజు, ఎంఇఒ-2 సుబ్బరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తులా శేషారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిక్కాల శ్రీనివాస్, సూపర్‌వైజర్ రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లా వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ శిబిరాలను సందర్శించి పర్యవేక్షిస్తున్నారు.

అంబాజీపేట : జగనన్న ఆరోగ్య సురక్ష పేదల ఆరోగ్యానికి రక్షణగా నిలుస్తుందని పి.గన్నవరం ఎంఎల్‌ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. వాకలగరువు సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన బుధవారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సత్యనారాయణమూర్తి, ఇఒపిఆర్‌డి మమత, కార్యదర్శి లక్ష్మీపతి, వైద్యులు పాల్గొన్నారు.

మామిడికుదురు మండలం ఈదరాడలో జగనన్న సురక్ష ఆరోగ్య సురక్ష క్యాంప్‌ను బుధవారం ఎంపీపీ కుసుమ వనజ కుమారి శ్రీధర్ సందర్శించారు. నగరం లూటుకుర్రు వైద్యాధికారులు కెజె.ప్రశాంత్, ఎం.స్పందన తదితరులు వైద్య సేవలు అందించారు. పరిపాలనాధికారి కారుపల్లి వెంకటేశ్వరరావు, ఇఒపిఆర్‌డి, కార్యదర్శులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఐ.పోలవరం : మండలంలోని జి.వేమవరం పంచాయతీ పరిధిలో జడ్‌పి ఉన్నత పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం వైద్యశిబిరాన్ని కలెక్టర్ హిమాన్షు శుక్లా పరిశీలించారు. వైద్యశిబిరం నిర్వహణకు చేసిన ఏర్పాట్లపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. సర్పంచ్ నల్లా సుదర్శనరావును అభినదించారు. వైద్యులు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మోర్త రాణి మిరియంజ్యోతి, వైసిపి మండల అధ్యక్షులు పిన్నమరాజు వెంకట పతిరాజు, మోకా రవికుమార్, మెండా వెంకటేశ్వరావు, తహశీల్దార్ ఝాన్సీలక్ష్మికుమారి, ఎంపిడిఒ డి.రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

ముచ్చిమిల్లి వైద్యశిబిరంలో మాట్లాడుతున్న మంత్రి వేణు

ఆత్రేయపురం : జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఎం.దుర్గారావు ప్రజలకు సూచించారు. బుధవారం ఉచ్చిలిలో నిర్వహించిన శిబిరాన్ని తహశీల్దార్ డివిఎస్.అనిల్‌కుమార్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఆత్రేయపురం పిహెచ్‌సి వైద్యులు వై.సుస్మిత ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది సేవలందించారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి పడాల సత్యనారాయణరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, ఆశాలు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

రామచంద్రపురం : ముచ్చిమిల్లిలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైసిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

కొత్తపేట : జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా అందరూ ఆరోగ్యవంతులు కావాలని ప్రభుత్వ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు కొత్తపేట మండలం వానపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఎంపిపి మార్గన గంగాధర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అముడ చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, జడ్‌పిటిసి సభ్యులు జి.రమాదేవి, ఎఎంసి చైర్మన్ రెడ్డి రవిదేవి, ఎంపిడిఒ ఇ.మహేశ్వరరావు, తహశీల్దార్ జెడి.కిశోర్‌బాబు, ఆర్‌డిఒ ముక్కంటి పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - సీతానగరం

రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. మండలంలోని సింగవరం గ్రామం అంబేద్కర్ కాలనీకి చెందిన బర్లా వెంకన్న (60) అనే వ్యక్తి రాజమహేంద్రవరం కూలి పనికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా మంగళవారం రాత్రి తొర్రేడు పెట్రోల్ బంకు సమీపంలో తిరుమల స్కూల్ బస్సు ఢీ కొట్టింది. దీంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న మతుని బంధువులు, దళిత నాయకులు ఘటనా స్థలానికి చేరుకుని బర్లా వెంకన్న కుటుంబానికి న్యాయం జరగాలని కోరుతూ రహదారిపైనే నిరసన చేపట్టారు.

అక్రమంగా తరలిస్తున్న మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - తాళ్లరేవు

పుదుచ్చేరి రాష్ట్రం యానాం నుండి అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు కోరంగి ఎస్ఐ పి.శ్రీనివాస్ కుమార్ తెలిపారు. తాళ్లరేవు సుబ్బారాయుడు దిమ్మ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు ఒక స్విఫ్ట్ కారులో అక్రమంగా మద్యం తీసుకువెళ్తుండగా అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి మొత్తం 90 మద్యం బాటిల్స్‌ను సీజ్ చేశామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

4,720 పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-రాజానగరం

అక్రమంగా తరలిస్తున్న నాలుగు టన్నుల 720 కేజీల ప్రజా పంపిణీ బియ్యాన్ని దివాన్ చెరువు జాతీయ రహదారిపై అధికారులు బుధవారం పట్టుకున్నారు. కృష్ణ జిల్లా తిరువూర్ నుంచి కాకినాడ పోర్టుకు ఒక వ్యాన్ అక్రమంగా పిడిఎఫ్ బియ్యం తరలిస్తున్నారని సమాచారం రావడంతో జాతీయ రహదారిపై దాడులు నిర్వహించారు. దీనిలో ఒక వ్యాన్‌లో అక్రమంగా తరలిస్తున్న 4,720 బియ్యాన్ని గుర్తించారు. వీటిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. దీని విలువ సుమారు రూ.1,88,800 ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో సిఐ టి.శ్రీనివాస రెడ్డి, ఎజి ఎస్‌వి.లక్ష్మీనారాయణ, ఎంఎస్ఒ కమల్ సుందర్, కానిస్టేబుల్స్ ఎస్‌కె.వల్లి, సిహెచ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

బంధువుల దాడిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గండేపల్లి

పి.నాయికంపల్లిలో బంధువుల దాడిలో పంచాయతీ స్వీపర్ మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పి.నాయకంపల్లిలో పంచాయతీ స్వీపర్ గంధం అబ్బులు (62) తన దగ్గర బంధువైన గంధం విజయకుమార్ తన భార్యతో గొడవ పడుతుండగా అబ్బులు మధ్యలో జోక్యం చేసుకున్నాడు. వారిద్దరి వాగ్వివారం రేగింది. దీంతో ఒకరిపై ఒకరు కర్రలతో తలపై దాడులు చేసుకున్నారు. విజయకుమార్, అతని బంధువులు గంధం శాంతమ్మ, ముప్పిడి వెంకటలక్ష్మి, వేమగిరి వరలక్ష్మి, కొమ్ముకూరి బేబమ్మ, గంధం సుబ్బమ్మ అబ్బులు ఇంటికి వెళ్లి కర్రలు, గునపాలతో దాడి చేయడంతో అబ్బులు అక్కడికక్కడే మరణించాడు. గండేపల్లి ఎస్ఐ గణేష్ కుమార్ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు అనంతరం జగ్గంపేట సిఐ బి.సూర్యఅప్పారావు సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు అబ్బులు భార్య కపావతి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు దర్యాప్తు చేస్తున్నారు.

థర్మోకూల్ బాక్స్ పేలి వ్యక్తి మృతి

ప్రజాశక్తి- అంబాజీపేట

అంబాజీపేట పశువైద్యశాల పరిధిలో మాచవరం గోపాలమిత్ర నొంద్రు శివశంకర్ (40) మంగళవారం సాయంత్రం బైకు చెట్టును ఢీకొని థర్మోకూల్ బాక్స్ పేలడంతో గాయపడి మృతి చెందాడు. మంగళవారం విధులు పూర్తిచేసుకుని స్వగ్రామం వాకలగరువు ఇంటికి వస్తుండగా మాచవరం శివారు దొమ్మేటివారిపాలెం సమీపంలో అదుపు తప్పి చెట్టును బైకు ఢీకొంది. బైక్‌కు ఉన్న థర్మో కూల్‌బాక్స్ పేలిపోయి తీవ్ర గాయావ్వగా అమలాపురం ప్రైవేటు ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. శివశంకర్ 2006 నుంచి గోపాలమిత్రగా వైద్య సేవలు అందిస్తున్నాడు. ఇటీవల వెటర్నరీ అసిస్టెంట్ పరీక్షలు రాశాడు. కుటుంబ బాధ్యతలు మోస్తున్న ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఉన్నారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని స్థానికులు కోరారు.

గణపతి ఆలయంలో లడ్డూ వేలం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

కొత్తూరు బర్మా కాలనీలోని బాల గణపతి ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డి నాయుడు బాబు ఆధ్వర్యంలో బుధవారం లడ్డూ వేలం పాటతో పాటు లడ్డూ లక్కీ డ్రా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ దంపతులు పాల్గొన్నారు. లడ్డూ వేలం పాటతో పాటు, లక్కీ డ్రాలో విజేతలకు ఆయన లడ్డూలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాన్ స్టాండ్‌లో అన్నదానం

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

అన్ని దానాల్లో కెల్లా అన్నదానం ఎంతో గొప్పదనిజనసేన పెద్దాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి తుమ్మల రామస్వామి (బాబు) అన్నారు. సామర్లకోట ఎఫ్‌సిఐ రోడ్డులోని మినీ గూడ్స్ వ్యాన్ స్టాండ్ వద్ద గణపతి నవరాత్రుల ముగింపులో భాగంగా బుధవారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జనసేన ఇంఛార్జి బాబు ప్రారంభించారు. సుమారు 1000 మందికి భోజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సరోజా వాసు, వ్యాన్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

పరిశుభ్ర జలాల అందజేతే లక్ష్యం

ప్రజాశక్తి -ఏలేశ్వరం

పరిశుభ్రమైన మంచినీరు ప్రజలు అందించటమే లక్ష్యమని ఏలేశ్వరం చైర్‌పర్సన్ అలమండ సత్యవతి అన్నారు. స్థానిక 20వ వార్డులో సిఎం డిఎఫ్ నిధులతో నిర్మించిన మంచినీటి ట్యాంకును ఆమె బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, శిడగం వెంకటేశ్వరరావు, మసిరపు బుజ్జి, సుంకర రాంబాబు, తొండరపు రాంబాబు, గొడుగు నాగేంద్ర ఉన్నారు.

యానాం వార్తలు

ఐటిఐలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - యానాం

యానాంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐలో ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ చేయడానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కృష్ణ సుధాకర్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఐటిఐలో సీట్ల భర్తీకి పుదుచ్చేరి కార్మికశాఖ ట్రైనింగ్ విభాగం ఈ నెల 6 వరకూ ఉన్న గడువును 10 వరకూ పొడిగించినట్టు తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు గడువులోపు సంప్రదించాలని కోరారు.

గుండెపోటుతో ఉద్యోగి మృతి

ప్రజాశక్తి - యానాం

యానాం మున్సిపాలిటీలో శానిటరీ వర్కర్ పాలెపు ఆనంద్ కుమార్ వర్మ (46) బుధవారం గుండెపోటుతో మతి చెందారు. మున్సిపాలిటీ సిబ్బందికి సుమారు 6 నెలలుగా వేతనాల్లేక ఆర్థికపరమైన ఇబ్బందులతో మనస్తాపానికి గురై గుండెపోటుతో మృతి చెందినట్లు సిబ్బంది, కుటుంబ సభ్యులు తెలిపారు. ఆనంద్‌కుమార్‌కు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. దీనిపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మాక్ డ్రిల్‌లో భాగంగా వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

సునామీ సహాయక చర్యలపై మాక్ డ్రిల్

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ ఆదేశాల మేరకు బుధవారం ఉదయం యానాంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. సునామీ వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, తక్షణ చర్యలు ఎలా తీసుకోవాలి తదితర అంశాలపై మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పించారు. పరిపాలనాధికారి మునుస్వామి, ఎస్‌పి రఘునాయగం పర్యవేక్షించారు.

ఉచిత దుస్తులకు పేర్లు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - యానాం

యానాం ఆదిద్రావిడ సంక్షేమ షెడ్యూల్ ట్రైబ్ శాఖ ద్వారా దీపావళిని పురస్కరించుకుని ఉచిత దుస్తులు పంపిణీకి సంబంధించి పేర్లు నమోదు చేసుకోవాలని ఆ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రేకాడి కృష్ణమూర్తి తెలిపారు. 18 ఏళ్లు నిండిన ఎస్‌సి యువతీ యువకులు, నూతనంగా వివాహం చేసుకున్నవారు బ్యాంకు అకౌంట్, ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్‌లను స్థానిక ఆదిద్రావిడ శాఖ కార్యాలయంలో ఈ నెల 6వ తేదీ సాయంత్రం 5 గంటలు లోగా అందజేయాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

బాలల హక్కులపై అవగాహన సదస్సు

గోకవరం :వీరలంకపల్లి గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం బాలల హక్కులు, చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రత్యూష కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలికలకు అందుతున్న సదుపాయాలు, వసతులపై ఆరా తీశారు. బాలికలకు ఉన్న హక్కులు, వివిధ చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల పరిసరాలు, టాయిలెట్స్, డార్మిటరీలు, భోజన శాలలను పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపితోనే రాష్ట్రంలో సంక్షేమం సాధ్యం

జగ్గంపేట రూరల్ : మండలంలోని మల్లిపాకలో టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆదేశాలతో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్‌విఎస్.అప్పలరాజు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మహిళల చైతన్య రథయాత్ర కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళలతో ఇంటింటికీ తిరిగి టిడిపి మ్యానిఫెస్టోను వివరించారు. బస్వా సూర్య ప్రకాశరావు, కంచుమర్తి రాఘవ, దాపర్తి సీతారామయ్య, కాపవరపు వెంకటరమణ, కలికట్ల గంగాధర్, కాపువరపు ప్రకాశం, గుమ్మల్ల అనంతలక్ష్మి, రాపాక లక్ష్మి, చెక్క మరియ పాల్గొన్నారు.

బాలికపై ఆటోడ్రైవర్ అత్యాచారం

- నిందితునికి స్థానిక నేతల అండ
- బాలిక తల్లిదండ్రులకు బెదిరింపులు
- ఆలస్యంగా వెలుగు చూసిన వైనం

ప్రజాశక్తి - రాజానగరం

ఏడేళ్ల చిన్నారిపై ఒక కామాంధుడు అత్యాచారానికి పాల్పడిన సంఘటన బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కోరుకొండ మండలం బూరుగుపూడికి చెందిన దంపతులు జిఎస్ఎల్ సమీపంలోని ఒక హోటల్లో పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. రాజానగరంలోని సూర్యారావుపేటలో నివాసం ఉంటున్నారు. వీరి ఏడేళ్ల కుమార్తె బూరుగుపూడిలో తాతయ్య వద్ద చదువుకుంటోంది. పాఠశాలకు సెలవులు కావడంతో ఇటీవల తల్లిదండ్రుల వద్దకు వచ్చింది. ఈ నెల 1న తల్లిదండ్రులు పనిపై బయటకు వెళ్లారు. ఈ సమయంలో రాజానగరానికి చెందిన ఆటో డ్రైవర్ రాయి నవీన్ చిన్నారికి బిస్కెట్లు ఇచ్చి, సెల్ ఫోన్ చూపించి సమీపంలో ఓ ఇంటికి తీసుకెళ్లాడు. అక్కడ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలికకు తీవ్ర రక్తస్రావం కావడంతో ఇంటికి పంపేశాడు. ఇంతలో ఆమె తల్లిదండ్రులు ఇంటికి వచ్చారు. బాలిక ఏడుస్తూ కనిపించడంతో ఆరా తీశారు. ఘటనపై ఆటోడ్రైవర్‌ను నిలదీశారు. ఈ సమయంలో స్థానికులు, కొంత మంది నాయకుల జోక్యం చేసుకుని సంఘటన బయటకు పొక్కకుండా రాజీ కుదిర్చే ప్రయత్నం చేశారు. బాలిక తల్లిదండ్రులు వినకపోయే సరికి వారిపై బెదిరింపులకు దిగారు. బాలికకు వైద్యం చేయిస్తామని చెప్పి తల్లిదండ్రుల నోరు మూసేశారు. రోజురోజుకూ బాలిక ఆరోగ్యం క్షీణించడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందారు. దీంతో బుధవారం సాయంత్రం వారు పోలీసులను ఆశ్రయించారు. తల్లింద్రుడల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ సుధాకర్ తెలిపారు. బాలికను వైద్యం నిమిత్తం ఆసుపత్రికి తరలించనున్నట్టు తెలిపారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి -కరప

కరప జూనియర్ కళాశాల విద్యార్థినిలకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసినట్టు హెచ్ఎం లీలా మనోహర్ తెలిపారు. ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థినులకు ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను 1996 -97 జెడ్‌పి హైస్కూల్ పూర్వ విద్యార్థులు అందించారు. 2024లో పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణులు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు 1984- 85 పూర్వ విద్యార్థులు రూ.5000, రూ.3000, రూ.2000 ఆగస్టు 15 రోజున పారితోషకం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ శ్రీరామచంద్రమూర్తి, నక్కా బుజ్జి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

విద్యార్థినికి స్టడీ మెటీరియల్ అందిస్తున్న పలువురు

ఓటరు జాబితాలో 7,355 తొలగింపులు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం నియోజకవర్గ ఓటర్ జాబితా రూపకల్పన ప్రక్రియలో 7,355 తొలగింపులు చేసినట్టు ఆర్‌డిఒ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి జె.సీతారామారావు తెలిపారు. బుధవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ జాబితా ఇంటింటికి సర్వేపై నిర్వహించిన సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ జాబితా రూపకల్పన ప్రక్రియలో చేర్పులు 4629 జరిగాయన్నారు.కొత్తగా ఓటర్ నమోదుకు 142 అప్లికేషన్లు, మరణించిన లేదా శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు 133 అప్లికేషన్లు, ఓటరు జాబితాలో మార్పులు, సవరణల కోసం 90 అప్లికేషన్లు, చిరునామా మార్పుకు 27 అప్లికేషన్లు వచ్చేయన్నారు. 10 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న డోర్ నెంబర్లు 191 ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో తహశీల్దారు జితేంద్ర, మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, వైసిపి తరపున జెడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, టిడిపి పట్టణ అధ్యక్షుడు రంధి సత్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు పాల్గొన్నారు.

ఇకెవైసి నమోదుకు మూడు రోజుల గడువు

ప్రజాశక్తి- సామర్లకోట రూరల్

ఇకెవైసి నమోదు గడువు మరో మూడు రోజుల్లో ముగియనున్నందున మండల పరిధిలో రైతు సోదరులు సత్వరమే వారి వేలిముద్రలను లేదా ఒటిపి ద్వారా రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి ఇమ్మడిశెట్టి సత్య సూచించారు. బుధవారం మండలంలో ఇకెవైసి నమోదు కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఒ సత్య మాట్లాడుతూ ఇప్పటికే మండల పరిధిలో పంటల నమోదు వంద శాతం పూర్తయిందని, ప్రభుత్వ వ్యవసాయ పద్ధతుల విడుదలకు అవసరమైన కెవైసి నమోదు మరో మూడు రోజుల్లో ముగియనుందన్నారు. మండలంలో 72 శాతం మంది రైతులు ఇకెవైసి నమోదు చేసుకున్నారని మిగిలిన రైతులు సరితంగా రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి నమోదు చేసుకోవాలన్నారు. ఇకెవైసి నమోదు కాకుంటే రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా ఇచ్చే పంటల బీమా, సున్నా వడ్డీ రుణాలు ముఖ్యంగా ధాన్యం కొనుగోలు వంటి పథకాలకు ఆటంకం ఏర్పడుతుందన్నారు. సత్యమే మిగిలిన రైతులు నమోదు చేసుకోవాలని ఎఒ విజ్ఞప్తి చేశారు.

గ్రామసభల్లో సమస్యలపై వినతుల స్వీకరణ

ప్రజాశక్తి - తాళ్లరేవు

గాడిమొగ పంచాయతీలో సర్పంచ్ కామాడి గోవలక్ష్మి అధ్యక్షతన బుధవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామ ప్రజల నుంచి పంచాయతీ కార్యదర్శి విజెవి.రమణ పలు వినతులు స్వీకరించారు. మత్స్య శాఖ ద్వారా ప్రభుత్వం అందించే స్కీములను ఎఫ్‌డిఒ గోపి ప్రజలకు తెలిపారు. తాళ్లరేవు పంచాయతీ సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసిని దేవి అధ్యక్షతన గ్రామసభలో ప్రజా సంఘాల ఐక్య వేదిక కన్వీనర్ టి.ఈశ్వరరావు పంచాయతీ ప్రజల సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. వార్డు మాజీ సభ్యుడు గుత్తుల మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ సభలో పంచాయతీ కార్యదర్శి నున్న వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో పంట కాలువ, పల్లికాలువ (మురుగుకాలువ) చెంతన పుంత రోడ్లు నిర్మించాలని, గంగాలమ్మ గుడి వద్ద నుంచి గుత్తులవారిపాలెం రామాలయం వరకు ఉన్న మెటల్ రోడ్డుపై ఉన్న భారీ గుంతలు పూడ్చాలని, పంట కాలువ వద్ద రైతాంగానికి ఉపయోగపడే పాంచాల నిర్మిం చాలని ప్రజలు కోరారు.

వినతులు స్వీకరిస్తున్న అధికారులు

ఫిష్ వర్తక సంక్షేమ సంఘం భవనం ప్రారంభం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

అమలాపురం రూరల్ ఈదరపల్లిలో కోనసీమ సెంట్రల్ డెల్టా ఫిష్ వర్తక సంక్షేమ సంఘ నూతన భవనాన్ని బుధవారం మంత్రి పినిపే విశ్వరూప్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం ఎంఎల్‌ఎ పొన్నాడ సతీష్ కుమార్, ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్, రాజోలు ఎంఎల్‌ఎ రాపాక వరప్రసాదరావు, అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ దంగేటి డోలమణి, మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, ఎంపిపి కుడిపూడి భాగ్యలక్ష్మి, సర్పంచ్ రాయుడు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గోరుముద్దను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి- సామర్లకోట రూరల్

ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న జగనన్న గోరు ముద్ద ప్రత్యేక పోషకాలతో కూడి ఉంటుందని, ప్రతి విద్యార్థీ తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఒ-1 వై.శివరామకృష్ణయ్య పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని, సరఫరా చేస్తున్న పదార్థాలను స్వయంగా రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట హెచ్ఎం సాయి రామకృష్ణ, ఎఎల్‌వి.కుమారి, కె.శ్రీనివాస్, ఎ.శ్రీవల్లి, కె.శేషారత్నం పాల్గొన్నారు.

భోజనాన్ని రుచి చూస్తున్న అధికారులు

ప్రభుత్వాసుపత్రికి కంప్యూటర్ బహూకరణ

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి బుధవారం తూర్పుపాకలుకు చెందిన వైసిపి నాయకుడు పడాల వీరరాఘవులు రూ.36 వేల విలువైన కంప్యూటర్‌ను అందించారు. బుధవారం ఆయన ఈ కంప్యూటర్‌ను ఆసుపత్రి సూపరింటెండెంట్ సూర్య కుమారి, డాక్టర్ సతీష్‌కు అందచేశారు.

భువనేశ్వరికి పలువురి సంఘీభావం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

టిడిపి అధినేత చంద్రబాబు సతీమణి భువనేశ్వరిని పలువురు నేతలు, వివిధ వర్గాల వారు కలసి సంఘీభావం తెలిపారు. రాజమహేంద్రవరంలో భువనేశ్వరి ఉంటున్న విడిది కేంద్రానికి పలు ప్రాంతాలకు చెందిన మహిళలు, నేతలు వచ్చి బుధవారం సంఘీభావం తెలిపారు. భువనేశ్వరిని కలిసి సంఘీభావం తెలిపిన వారిలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్, ఎంఎల్‌సి గద్దె అనురాధ, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, బుద్ధా నాగజగదీశ్వరరావు, తెలంగాణకు చెందిన పలువురు కలిశారు..

గురుకుల పాఠశాలలో డిఎం అండ్ హెచ్ఒ తనిఖీ

ప్రజాశక్తి - గోకవరం

మండలంలోని వీరలంపల్లిలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో బుధవారం డిఎం అండ్ హెచ్ఒ జాన్సన్ రాజు పరిశీలించారు. విద్యార్థులకు వడ్డించే ఆహార పదార్థాలను పరిశీలించారు. వంటశాలను, విద్యార్థుల వసతి గదులను, బాత్రూమ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి సౌకర్యాలపై విద్యార్థులను ఆరా తీశారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

KANAKADURGA
FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్ :- ఫస్ట్‌ఫ్లోర్, పద్మజ థియేటర్ రోడ్డు, మల్కిపురం - 2-1-81, ఫస్ట్‌ఫ్లోర్, హనుమాన్ కాంప్లెక్స్, కెఎన్ఎఫ్ మెయిన్‌రోడ్డు, ఖజానా జ్యూయలరీ ప్రక్కన, అమలాపురం. - ఫస్ట్‌ఫ్లోర్, ద్వారకా కాంప్లెక్స్, బస్టాప్ ఎదురు, విక్టరీ గార్డెన్ ప్రక్కన, రావులపాలెం

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-10-2023 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 524.58 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాలొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
AMALAPURAM AREA CELL NO-8074656196

ప్రకటన

మా క్లయింట్ అయిన కాకినాడ జిల్లా, కాకినాడ మండలం, సర్పవరం గ్రామం, వాటర్ ప్లాంట్ దగ్గర పంచాయతీ రోడ్, డోర్ నెం.3-336/2 రు కాపురస్తులు వెన్న వీరరాఘవులు గారి భార్య వెన్న వీణా గారు మాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా

మా క్లయింటు అయిన వెన్న వీణా గారు **Piramal Finance** వారి వద్దకు ఆస్తిని అనగా 1) తేది: 4-8-2022 నెం.3357/2022 తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో చేరిన సర్పవరం గ్రామ పంచాయతీకి చెందిన సర్పవరం గ్రామం తాలూకు సర్వే క్విటురెంటు యానాం టి.డి.7750, పాత సర్వే నెం.32/1ఏ, ప్రస్తుత సర్వే నెం.32/2రు దాఖలా య.3.18 ట్లులో య.0.16 ట్లులో ఉత్తరం వైపు చ॥గ॥ 345.74 లు స్థలములో చ॥గ॥ 22.33 లు లేక 18.59 చ॥మీ॥లు స్థలము అందలి నూతనముగా నిర్మించబడుతున్న ఆర్.సి.సి.రూఫ్ డాబా ఇల్లునకు దర్మిలా 2) తేది: 04-08-2022 నెం.3358/2022 తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో చేరిన సర్పవరం గ్రామ సంచాయతీకి చెందిన, సర్పవరం గ్రామం తాలూకు సర్వే క్విటురెంటు యానాం టి.డి.7750రు, పాత సర్వే నెం.32/1ఏ, ప్రస్తుత సర్వే నెం.32/2రు దాఖలా పూరా య.3.18ట్లులో య.0.16 ట్లులో ఉత్తరం వైపు చ॥గ॥345.74 లు స్థలములో తూర్పు వైపున రెండు ప్రతులుగా గల చ॥గ॥ 140.75 లు లేక 117.68 చ॥మీ॥ లు స్థలము అందలి అసెస్మెంట్ నెం.2841రు, డోర్ నెం.3-321 రు గల ఎ.సి.సి. రేకుల షెడ్డు కొదువ పెట్టి రిజిష్టర్ తనఖా చేసి అప్పు పొందే నిమిత్తం వెళ్లినారు. సదరు ఆస్థి మా క్లయింటుకు వెన్న లచ్చుబాబు మరియు వెన్న బాబ్జి ద్వారా సంక్రమించినది. ఆ విషయమై మా క్లయింటు పైన ఉదహరించిన ఆస్తిని బ్యాంక్‌లో కొదువ పెట్టు విషయములో గానీ ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములు అయినా ఉన్న యెడల ఈ తేదీ లగాయితు 7 దినములలోగా మా క్లయింటునకు గాని లేదా ఈ దిగువ ఉదహరించిన మాకు గాని లిఖిత పూర్వకముగా తెలియపరచవలెను. లేనియెడల ఎవరికీ ఎట్టి అభ్యంతరములు లేవని భావించి మా క్లయింటు ముందునకు సాగెదరు. తదుపరి ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములైననూ తెలిపిన యెడల అవి మా క్లయింటును బైండు చేయవు. అట్టివి చెల్లనేరవు.

వక్కలంక సత్యనారాయణమూర్తి,
P (V) వాణిశ్రీ, M (T) రాజశ్రీ, అడ్వకేట్స్,
డో.నెం.7-9-29, సాంబమూర్తి వీధి, రామారావుపేట, కాకినాడ, సెల్: 98490 12112

పాస్‌పోర్టు పోయినది

బొడ్డు మురళీ వెంకట లోవ శివ మోహన్, తండ్రి: అప్పారావు (లేటు), శ్రీనగర్ కాలనీ, రాజారత్నా నాల్గొవ వీధి, డోరు నెం. 4-19-62/12, శ్రీ సీతారత్నం నిలయం వద్ద, మండపేట, కోనసీమ జిల్లా అనువారు ది. 01-10-2023న నేను పాస్‌పోర్టు జిరాక్స్ తీసుకొనుటకు కలువ పువ్వు సెంటర్‌కు మోటారు సైకిల్‌పై వెళ్తున్న సమయంలో దారి మధ్యలో బ్యాగు పోగొట్టుకున్నాను. బ్యాగులో కొన్ని జిరాక్స్ కాపీలు, పాస్‌పోర్టు కూడా కలదు. పాస్‌పోర్టు నెం. **R1855736.** ఈ నెంబరు గల పాస్‌పోర్టును ఎవరికైన దొరికినచో పై అడ్రస్ నందు గాని, నా సెల్‌ఫోన్ నెంబర్‌కు గాని తెలియజేయగలరు.

సెల్: 94940 23109

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, HYDERABAD
O.S.NO.1714 OF 2023

Between:
Union Bank of India, (erstwhile Andhra Bank merged UBI) Credit Card Division, Koti, Hyderabad, Represented by the Manager ...Plaintiff
AND
Sri Surendra Babu Kalichetti, S/o. Sri Narayana, aged about 45 years, Occ: Sole Proprietor, Subrahmaneswara Sarees, R/o. D.No.8-4-46, Patur road, Kovur-524137 ... Defendant

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs. 2,98,392.39Ps. (Rupees Two Lakh Ninety Eight Thousand Three Hundred Ninety Two and Thirty Nine Paise\only) together with subsequent interest @2.95% per month compounded monthly and service charges from date of suit till realization and costs and the same stands posted to **17.10.2023** for your appearance in person or through duly appointed Advocate at **10:30**A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff
HNo. 16-11-16/T/5,
West Prasanthnagar Colony,
Moosarambagh, Hyderabad-500036

Summons
In The Court Of The Senior Civil Judge :: Tanuku
O.S.No. 73/2022

Between:
Smt. Karri Satyavathi ...*Plaintiff*
AND
Gade Nageswara Rao ...*Defendant*

Summons and the Notices in IA No. 848/2022
To The Defendant:
Gade Nageswara Rao, S/o. Venkata ratnam, D.No. 4-30, Kanuru, Peravali Mandal, East Godavari District.

Whereas you have not been receiving the summons and notice in the above matter on several occassions and so the Hon'ble Court was pleased to order summons to you by way of paper publication. Therefore, you are hereby called upon to appear before the Hon'ble court on **12-10-2023 at about 10:30 A.M.** either personally or through your advocate and to raise your defense. Lest, the matter will be heard and decided in your absence.

//By Order Of Court//
VEDULA RAMA SASIDHAR
Advocate, Tanuku.
Cell: 90301 15165

In the Court of the IV Additional District Judge at Kakinada
M.V.O.P. No. 15/2022

Between:
Varadhi Raju ...*Petitioner*
AND
Hemant Ramawat and another ...*Respondents*

To:
Respondent No-1:
Hemant Ramawat, S/o. Naresh Ramawat, aged 28 years, C/o. Brahmin, Back side of Urvasi Theatre, Mangalavarapupeta, Rajamahendravaram, E.G.Dist.,

పై నెంబరు పిటిషన్‌లో 1వ రెస్పాండెంటు అయిన మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపినను ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 06-10-2023వ తేదీకి వాయిదా వేసినారు. కావున మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఎం.కె.స్వామి, అడ్వకేట్
కాకినాడ, సెల్: 8125985539

మహారాజశ్రీ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కాకినాడ
E.A. 22/2020, E.A. 682/2016
E.P. 242/1994, O.S. 94/1987

Between:
యడ్లపల్లి జానకీదేవి ...*DHR*
AND
యడ్లపల్లి సుబ్బలక్ష్మి ...*JDR*

పై నెంబర్ కేసులో DHR యడ్లపల్లి జానకీదేవి, W/o. సుబ్రహ్మణ్యం, కాకినాడ వారు, JDR యడ్లపల్లి సుబ్బలక్ష్మి, W/o. గోపాలకృష్ణ, కాకినాడ వారి యొక్క బంగారు వస్తువులు 1) బంగారు గాజులు 2, 2) చిన్న బంగారు ఉంగరం, 3) బంగారు గొలుసు, 4) బంగారు చెవిదిద్దులు 4, 5) జడకుచ్చులు 2, 6) బంగారు మేటీలు 2 జప్తు చేసి ఉన్నారు. DHR, JDR రాజీపడి DHR కి JDR ఇవ్వవలసిన మొత్తం పూర్తిగా ఇచ్చి ఉన్నారు. తదుపరి JDR యడ్లపల్లి సుబ్బలక్ష్మి గారు పై బంగారు వస్తువులు ఇప్పించమని దరఖాస్తు చేసి ఉన్నారు. పై వ్యవహారంలో ఎవరికైన ఎటువంటి అభ్యంతరాలు ఉన్న యెడల **ది. 31-10-2023వ తారీకున ఉదయం 10.30 ని॥లకు** కోర్టు వారు ముందు హాజరై దరఖాస్తు చేసుకోవలెను. అట్లు లేని యెడల ఈ పైన ఉదహరించిన బంగారు వస్తువులుపై ఎవరికి ఎటువంటి అభ్యంతరాలు లేవని భావించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఎస్.నూకరాజు, అడ్వకేట్
కాకినాడ, సెల్: 9848524409

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. No. 1204/2023 in **A.S. No. 64/2023**

Between:
Kolanti Anuradha ...*Petitioner/ Appellant*
AND
Reddy Trinadha Kumar and Others ...*Respondents/ Respondents*

R-5/D5: Motepalli Suryavathi, W/o. Ramakrishna, Hindu, aged 52 years, House Wife, R/o. Near Vambay Colony, Beside Chintachettu, Rajahmundry, East Godavari District.
R-6/D6: Motepalli Ramesh, S/o. Ramakrishna, Hindu, aged 29 years, R/o. Near Vambay Colony, Beside Chintachettu, Rajahmundry, East Godavari District.
...*R5/D5 and R6/D6 Respondents/ Defendants*

పై నెంబరు పిటిషన్‌లో మరియు దావాలో 5 మరియు 6వ రెస్పాండెంట్స్ మరియు ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 13-10-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మరియు దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మరియు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ముప్పాళ్ల సుబ్బారావు
ముప్పాళ్ల విశాల్ స్ఫూర్తి
రాజమండ్రి అడ్వకేట్స్, రాజమండ్రి
04-10-23 సెల్: 9397902903